TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 112 | ఆదివారం 15-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

## బహుముఖ ప్రతిభా కేంద్రాలుగా గురుకులాలను

# తీర్చిదిద్దండి



## - ఉపాధ్యాయులకు రేవంత్ రెడ్డి పిలుపు

- విద్యార్థులపై పెట్టేది పెట్టుబడే
- విద్యార్థులపై పెట్టు డబ్బు ఖర్చుగా చూడవద్దు
- ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన సిబ్బంది ఉంది
- ఎందుకు ప్రైవేటు స్కూల్స్ తో పోటీ పడలేకపోతున్నాం
- గురుకులలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాలలో ఉన్నారు ఎందుకు నేడు ప్రమాణాలు దిగజారుతున్నాయి
- ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆత్మవిమర్శ చేసుకోండి
- బహుముఖ ప్రతిభకు కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి
- ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలలో విశ్వాసం పెంచండి
- చిలుకూరు గురుకులంలో రేవంత్ రెడ్డి హిత వచనాలు

**హైదరాబాద్ :** చిలుకూరు - విద్యారంగం పై పెట్టే డబ్బులు ఖర్చు కాదని.. అది వారిపై పెట్టే పెట్టుబడి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ను ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ అమలు చేస్తున్నారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూ రూపొందించింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంచుతామన్నారు. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఇటీవలే డైట్ ఛార్జీలు పెంచారన్నారు.

గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు బాగున్నాయని చెప్పారు. విద్యార్థులకు ఆరు నెలల తరువాత పుస్తకాలు ఇస్తే ఏం ప్రయోజనమని అంటూ తమ ప్రభుత్వంలో స్కూల్ ప్రారంభమైన మొదటి రోజే పుస్తకాలు అందజేస్తున్నట్టు తెలిపారు.గురుకులాల్లో చదివిన ఓ విద్యార్థి చనిపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలని తమ ప్రయత్నమని చెప్పారు రేవంత్ రెడ్డి. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, మాజీ డీజీపీ మహేందర్రెడ్డి ఒకప్పటి గురుకులాల విద్యార్థులే అని చెప్పారు. వాటిలో చదివి ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారన్నారు..ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని అంటూ దానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నామన్నారు రేవంత్ రెడ్డి. డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎత్తి పొడిచారు.

కాని తమ ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. పెరిగిన ధరలు, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ 200 శాతం పెంచామని తెలిపారు. రాష్ట్రంలోని 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23లక్షలు విద్యార్థులు చదువుకుంటున్నారని, అలాగే 11వేల ప్రయివేటుశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారనన్నారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కు అర్హత ఉందా? అని ప్రశించారు రేవంత్ . అర్హత కలిగిన, నిష్ఠాతులైన ఉపాధ్యాయం వర్గం ఉన్నప్పటికీ మనం మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్‌ను ఎందుకు తయారు చేయలేకపోతున్నామని అన్నారు.. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఈ విషయంపై ఆలోచన చేయాలని కోరారు.

శ్రీమంతుడుకి , పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుందని అంటూ మనల్ని నమ్మి వాళ్లు ప్రభుత్వం హాస్టళ్లకు పంపితే మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు ముఖ్యమంత్రి. గురుకుల పాఠశాలలో మరణాల వంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన

మిగతా 2లో

## జమిలీ బిల్లు వచ్చినా ఎపిలో ఎన్నికలు 2029లోనే చంద్రబాబు

జమిలి బిల్లుకు మా మద్ధతు

జమిలి అమల్లోకి వచ్చినా 2029లోనే ఎన్నికలు

వైసీపీ నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

2047 నాటికి ఏపీ నెంబర్ వన్ అవుతుంది

బీజేపీ అగ్రనేత ఎల్.కే అద్వానీ త్వరగా కోలుకోవాలి

ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు

73 లక్షలకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

క్యాడర్, నాయకులకు సీఎం చంద్రబాబు అభినందనలు



గుంటూరు %-% జమిలీ బిల్లు అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని స్పష్టం చేశారు చంద్రబాబు . ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామన్నారు. జమిలీపై అవగాహన లేని వైసీపీ పబ్బం గడుపుకోవటానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని మండిపడ్డారు. 2027 లోనే ఎన్నికలొస్తాయని వైసిపి చెప్పుకోవడం వారి అవగాహనా రాహిత్యమని అన్నారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన నేటి ఉదయం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, వైసీపీ నేతల మాటలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయాయన్నారు. వాళ్లు చేసే డ్రామాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతీ చోటా దీనిపై చర్చ జరగాలన్నారు. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని చెప్పారు. 1996 నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు, 2020 నాటి పరిస్థితులు బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరి కళ్లకూ కనిపిస్తున్నాయన్నారు. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసే కార్యక్రమం కాదన్నారు. భవిష్యత్తుతరాల బాగు కోసం చేసే ఈ ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని అన్నారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే ఈ విజన్ 2047 అని స్పష్టం చేశారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామన్నారు. ఈసారి పెట్టే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఎన్నో మార్పులు తీసుకొస్తామని.. సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు %-% సమాధానాల రూపంలో దీనిని నిర్వహిస్తామన్నారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చించాల్సిన అంశాలపై అజెండా పంపి వాటిపై సమాధానాలు కోరతామని అన్నారు. తద్వాం

మిగతా 2లో

## ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు కష్టాలు -హరీశ్ రావు

మాటలే తప్ప చేతలు లేని వ్యక్తి రేవంత్

ఇప్పటికే 49 మంది విద్యార్థులు మరణించారు

అయినా సిఎం స్పందన కరవు

ఇప్పటికైనా కళ్లు తెరవండి..

విద్యార్థులకు మంచి ఆహారం పెట్టండి

రేవంత్ కు హరీశ్ రావు హితవు



హైదరాబాద్ - మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కావాలి..? ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలి..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న

మిగతా 2లో

## రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది: ప్రధాని మోదీ

-రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శ

-మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్న ప్రధాని

-ఈ దేశాన్ని ఒక కుటుంబం 55 ఏళ్లు పాలించిందన్న మోదీ

-ఆ కుటుంబం రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు ప్రయత్నించిందని విమర్శ



మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళు పూర్తైన సందర్భంగా లోక్ సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. మన రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ ఎన్నో విధాలుగా ప్రయత్నించిందని విమర్శించారు. రాజ్యాంక శక్తి, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నాయన్నారు. తమ పరిపాలనను చూసి ప్రజలు తమకు వరుసగా అవకాశాలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ

మిగతా 2లో

## ఎన్టీఆర్ ను చరిత్ర మర్చిపోదు: వెంకయ్యనాయుడు

-ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలో వెంకయ్యనాయుడు ప్రసంగం

-ఎన్టీఆర్ కారణజన్ముడు అని కొనియాడిన భారత మాజీ ఉపరాష్ట్రపతి

-ఎన్టీఆర్ లో మూడు గుణాలు తనకు బాగా నచ్చుతాయని వెల్లడి



**విజయవాడ:** ఎన్టీఆర్ కారణజన్ముడు అని, ఆయన వజ్ర సంకల్పం కలిగిన వ్యక్తి అని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఇవాళ కృష్ణా జిల్లా పోరంకిలో నిర్వహించిన ఎన్టీర్ సినీ వజ్రోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఎన్టీఆర్ లో తనకు అన్నిటికంటే బాగా నచ్చేది క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పనిచేయడం అని వెల్లడించారు. ఈ మూడు ఉంటే జీవితంలో ఎవరైనా పైకి వస్తారని, ఈ మూడింటిని అలవర్చుకోవడమే మనం ఆ మహనీయుడికి అర్పించే నివాళి అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. "ఎన్టీ రామారావు విలక్షణమైన వ్యక్తిత్వం కలిగినవారు. ఆయనకు క్యారెక్టర్, కాలిబర్, కెపాసిటీ, కాండక్ట్... ఇవన్నీ ఆయనకు నిండుగా, మెండుగా ఉన్నాయి. లోతుగా గమనిస్తే ఆయన సినిమాల్లోని మాటల్లో, పాటల్లో ఒక సందేశం ఉంటుంది. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, డిస్ట్రిబ్యూటర్ గా సినీ చరిత్రలో ఎన్టీఆర్ గారి స్థానం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఆయన ఏకాగ్రత అమోఘం. ఏదైనా ఒకటి అనుకుంటే

మిగతా 2లో

# బహుముఖ ప్రతిభా కేంద్రాలుగా గురుకులాలను తీర్చిదిద్దండి

అవసరం ఉందదన్నారు. ఇక విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామని చెప్పారు రేవంత్.. కుట్టు పనికి ఇచ్చే రుసుం రూ.25 నుంచి రూ.75 కు పెంచామన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇక వారంలో రెండు,మూడు రోజులు రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు..విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులలో నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగ సమస్య పెరుగుతోందని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి.. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో 75 ఐటీఐ లను టాటా సంస్థతో కలిసి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయనున్నామన్నారు.. దీంతో పాటుగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతామని అన్నారు%2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించిన వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో నిఖత్ జరీన్, సిరాజ్ లాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు.. విద్యార్థులలో ఉన్న క్రీడా ప్రతిభను కూడా వ్యాయమ ఉపాధ్యాయులు గుర్తించి వారిని పొత్సహించాలని కోరారు.ఇక సమావేశం ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి విద్యార్థుల తో కలసి భోజనం చేశారు.

గురుకులాల బాటలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు గురుకులాలను సందర్శించారు. ఖమ్మం జిల్లా బోనకల్ పాఠశాలలో కామన్ డైట్ మెనూను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. షేక్పేట గురుకుల పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. తరగతి గదిలో డిజిటల్ బోర్డు పనితీరును పరిశీలించారు. సికింద్రాబాద్ మహేంద్రహిల్స్లో గురుకుల పాఠశాలను మంత్రి ఉత్తమక్కుమార్ రెడ్డి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల, కళాశాలల్లో విద్యా బోధన, సమస్యలపై మంత్రి ఆరా తీశారు.

## జమిలీ బిల్లు వచ్చినా ఎపిలో ఎన్నికలు 2029లోనే చంద్రబాబు

ా సమయాన్ని సద్వినియోగం జరగటంతో పాటు మంత్రులు %-% అధికారుల మధ్య ఇంట్రాక్షన్ పెరుగుతుందన్నారు.

ఇది ఇలా ఉంటే బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వాణీ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరడంపై సీఎం స్పందిస్తూ.. ఆసుపత్రిలో చేరిన అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అద్వానితో తనకు దశాబ్దాల కాలం నుంచి అనుబంధం ఉందన్నారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అద్వాణీ సహకారం మరువలేనిది అని అన్నారు.కాగా..పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అనంతరం అందుబాటులో ఉన్న ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సాగునీటి సంఘాలు, సహకార ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. చంద్రబాబు భేటీలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, దేవినేని ఉమా, చినరాజప్ప, అశోక్ బాబు తదితరులు ఉన్నారు.కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామాన్ని నేడు సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. గ్రామంలోని శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో నవమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం జరిగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ అధినేత, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (శనివారం) మధ్యాహ్నం 3.45 గంటలకు ఉండపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్లో సీఎం చంద్రబాబు బయలుదేరి 4.00 గంటలకు డోకిపర్రు గ్రామానికి చేరుకుంటారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి చేరుకుంటారు.ఆలయ బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హెలికాప్టర్లో బయలుదేరి సాయంత్రం 5.20 గంటలకు విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా పోరంకిలోని మురళీ రిసార్ట్సకు చేరుకుంటారు. 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అక్కడ మీటింగ్లో పాల్గొంటారు. అనంతరం 8.30గంటలకు ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.కాగా, సీఎం హెలికాప్టర్లో డోకిపర్రు రానున్న దృష్ట్యా స్థానిక మేఘా సంస్థ ఫార్మ్ హౌస్ ఎదుట పొలాల్లో హెలిపాడ్ నిర్మాణానికి ఎస్పీ, కలెక్టర్ నిన్న పరిశీలించి అనుమతి ఇచ్చారు. దీంతో మేఘా సంస్థ ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికన హెలిపాడ్ నిర్మాణ పనులు చేపట్టారు. చంద్రబాబు పూజలు చేసే ప్రాంతాన్ని ఎస్పీ, కలెక్టర్ పరిశీలించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆలయ ప్రతినిధులకు సూచనలు చేశారు.: జమిలి అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది 2029లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం అమరావతిలో మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించాం. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోందన్నారు. ఆ పార్టీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని, వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందని, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలని సూచించారు. వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతి చోటా చర్చ జరగాలని, విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలని కోరారు.గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికీ కనిపిస్తున్నాయని, 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒకరోజు పెట్టి వదిలేసేది కాదని, భవిష్యత్తు తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047 అని, సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకువస్తామని, సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు-సమాధానాల రూపంలో నిర్వహిస్తామని చెప్పారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చ అంశాలు పంపి సమాధానాలు కోరుతామని, దీంతో సమయం సద్వినియోగం కావడంతో పాటు మంత్రులు-అధికారుల మధ్య సమన్వయం పెరుగుతుందన్నారు. ఆసుపత్రిలో చేరిన బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఆడ్వాణీతో నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. ఆనాడు ఏపీ అభివృద్ధిలో ఆయన సహకారం మరువలేనిది" అని చంద్రబాబు తెలిపారు.

పార్టీ సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు: సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కాగా నేటికి 73 లక్షలకు చేరింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. సభ్యత్వ నమోదు అంశాలను ఆ విభాగ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. నేటికి దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు.సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు తెలుగుదేశం సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డవలెప్మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సిఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఎం తెలిపారు. కష్టపడి పని చేసిన వారికి మెరిట్ పద్ధతిలో పదవులు ఇవ్వడంతో పాటు ఆయా కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే కార్యక్రమం పార్టీలో అన్ని స్థాయిలో జరుగుతుందన్నారు.

## ముఖ్యమంత్రి నిర్లక్ష్యంతోనే విద్యార్థులకు కష్టాలు -హరీశ్ రావు

విద్యార్థిని లీలావతిని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలసి నేడు హరీశ్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ, గురుకులల్లో ఫుడ్ పాయిజన్ అభం శు భం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని అన్నారు.. కలుషిత ఆహారం విద్యార్థుల ప్రాణాలను బలిగొంటుందని , రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి అయినప్పటికీ ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తున్నదన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని మండిపడ్డారు.గురుకులాలను పరిశీలించుకు వెళు తున్న ప్రతి పక్ష నాయకులను అడ్డుకుంటారని అన్నారు హరీశ్ రావు. మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి , సత్యవతి లను కూడా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడం పై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తు పై లేదా? అంటూ నిలదీశారు.న్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురై ఆసుపత్రి పాలయ్యాడని వెల్లడించారు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వేడడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదన్నారు.

ఏడాదిలో ఏ ఘనకార్యాలు చేశారని ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చారని దుయ్యబట్టారు..తాము గట్టిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వార్డెన్లు, ప్రిన్సిపల్స్ మీద చర్యలు తీస్కొని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు.మధ్యాహ్న భోజనానికి నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్నరని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం లేదని హరీశ్ రావు వేలెత్తిచూపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే గురుకులాల మొక్కుబడి సందర్శన కాకుండా పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి అని కోరారు.ప్రచారం కోసం కాదు పిల్లల భవిషత్తు కోసం ఆలోచించండి అని హరీశ్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు%ొ% చలికాలం పిల్లలు వణుకుతున్నారని, వేడి నీళ్ళు కూడా లేవన్నారు%ొ% , ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు.. హాస్టళ్లలో పని చేసే సిబ్బంది జీతాలు ఇవ్వడం లేదని, . గ్రీన్ ఛానెల్ ఉంటే ఆరు నెలలుగా హాస్టళ్లకు ఎందుకు డబ్బులు ఇవ్వటం లేదు అని హరీశ్రావు నిలదీశారు.

# సిరియా: అసద్ ప్రభుత్వం తమను వ్యతిరేకించినవారిని బంధించిన భూగర్భ చీకటి గదులు ఎలా ఉన్నాయో చూశారా

సిరియన్లు భయపడినట్లే, ప్రభుత్వ వ్యతిరేకుల్ని బంధించి హింసించారు. బీబీసీ ప్రతినిధి ఫెరస్ కిలాని, గత ప్రభుత్వం అండర్గ్రౌండ్లో ఏర్పాటు చేసిన రహస్య ప్రాంతాల్ని పరిశీలించారు. కేవలం కొద్దిమందికి మాత్రమే అనుమతి ఉన్న ప్రపంచం ఇది.సిరియా రక్షణ ప్రధాన కేంద్రంలో దేశపు నిఘా విభాగం రహస్యంగా నిర్వహించిన నెట్వర్క్ను బీబీసీ గుర్తించింది. ఒళ్లు జలదరించేలా ఉన్న ఈ నెట్వర్క్, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన వారి అరాచకానికి సాక్ష్యంగా కనిపిస్తోంది.ఇందులో ఏర్పాటు చేసిన చిన్న చిన్న గదులకు బలమైన మందపాటి ఇనుప తలుపులు ఉన్నాయి. ఒకదాని తర్వాత మరొకటి వరుసగా ఉన్న గదుల్లో ఖైదీలను ఉంచేవారు.ఒక గది లోపలకు చూస్తే, అది కేవలం రెండు మీటర్ల పొడవు, ఒక మీటరు వెడల్పుతో మురికి గోడల మీద, ఎండిపోయిన మరకలు కనిపిస్తాయి.గది పైన ఏర్పాటు చేసిన చిన్న కిటికీల ద్వారా వచ్చే సూర్యరశ్మి వల్ల కొద్దిపాటి వెలుతురు వస్తుంది.బందీలను నెలల తరబడి ఈ గదుల్లోనే ఉంచి విచారణ పేరుతో హింసించేవారు.సిరియా రాజధాని డమాస్కస్లో రద్దీగా ఉండే కాఫర్ సౌసా డిస్ట్రిక్ట్లో ఇది వీధికి కొంత దిగువ భాగంలో ఉంది.ప్రతీరోజూ ఈ మార్గం గుండా వందల మంది సాధారణ సిరియన్ పౌరులు వెళుతూ వస్తూ ఉంటారు. తమ తోటి పౌరులను బంధించి, హింసించిన ప్రదేశానికి కొన్ని మీటర్ల దూరంలోనే వారు తమ రోజువారీ జీవితాన్ని గడుపుతున్నారు.నేల మాళిగలోని వరండాలో పదవి కోల్పోయిన బషర్ అల్ అసద్ చిరిగిపోయిన చిత్రాలు ఉన్నాయి.



దేశంలోని గూఢచార సంస్థలు లక్షల మంది పౌరుల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ఉపయోగించే ఫైళ్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయి.ఖైదీలను ఇక్కడ కొంత కాలం ఉంచిన తర్వాత, వారిని డమాస్కస్ శివార్లలో ఉన్న భయంకరమైన సేడ్నేయా జైలులాంటి లాంగ్ టర్మ్ డిటెన్షన్ సెంటర్లకు తరలించేవారు.ఇది సిరియా గత ప్రభుత్వం నిర్వహించిన విస్తృతమైన నెట్వర్క్లో ఒక భాగం మాత్రమే.సిరియా, డమాస్కస్, బషర్ అల్ అసద్, రెబల్స్, ఇంటెలిజెన్స్ఫొటో క్యాప్షన్,సిరియాలో ఉన్నత వర్గాలకు చెందిన వ్యక్తుల చిరిగిన చిత్రాలు ఇప్పటికీ గోడలకు వేలాడుతున్నాయి.2011లో అల్ అసద్కు వ్యతిరేకంగా పోరాటం మొదలైనప్పటి నుంచి 2024 జులై వరకు 15,102 మందిని ఈ జైళ్లలో చిత్రహింసలు పెట్టి చంపేసినట్లు స్వతంత్ర పర్యవేక్షణ గ్రూప్ సిరియన్ నెట్వర్క్ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది.2024 ఆగస్టులోనే లక్ష 30వేల మందిని అరెస్ట్ చెయ్యడం లేదా బలవంతంగా అదుపులోకి తీసుకోవడంలాంటివి జరిగి ఉండొచ్చని ఆ సంస్థ అంచనా వేసింది.అసమ్మతిని అణచివేసేందుకు చిత్రహింసలు పెట్టడం లేదా కనిపించకుండా చెయ్యడాన్ని అల్ అసద్ ప్రభుత్వం దశాబ్దాలుగా ఒక పాలసీలాగా అమలు చేసిందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చెప్పింది.సిరియాలోని నిఘా వర్గాలు జవాబుదారీతనం లేకుండా వ్యవహరించాయని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అభివర్ణించింది.బషర్ అల్ అసద్: కంటి డాక్టర్ 'కఠిన పాలకుడు' ఎలా కాగలిగారు..


## రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది: ప్రధాని మోదీ

ఏళ్లు పాలించిందని, ఆ కుటుంబమే ఈ దేశానికి ఎన్నో విధాలుగా నష్టం చేసిందన్నారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖ రాశారని పేర్కొన్నారు. ఆయన తప్పు చేస్తున్నాడని బాబూ రాజేంద్ర ప్రసాద్ చెప్పారని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారని మోదీ అన్నారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులను కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందిని జైళ్లకు పంపించారని, కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు చేశారని ధ్వజమెత్తారు. సోనియా గాంధీ కీలక నిర్ణయాలు తీసుకునేవారని మాజీ ప్రధాని మన్మోహన్ అన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనకు ఈ వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.మన దేశ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అన్నారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత దక్కాలన్నారు. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని తెలిపారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్గా మార్చాలన్నారు. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్ప విధానమని ప్రధాని అన్నారు. కొంతమంది స్వార్థపరుల వల్ల స్వాతంత్ర్యం వచ్చాక మనం అనేక కష్టాలు పడ్డామన్నారు.బానిసత్వంలో ఉన్నవాళ్లు మన దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆరోపించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారని విమర్శించారు. పేదలు ఉపాధిని వెతుక్కుంటూ వివిధ ప్రాంతాలకు వెళ్తారని అందుకే వన్ నేషన్ వన్ రేషన్ కార్డు విధానాన్ని తీసుకొచ్చామన్నారు. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించిందన్నారు. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం ఏర్పడుతుందన్నారు.

## ఎన్టీఆర్ ను చరిత్ర మర్చిపోదు: వెంకయ్యనాయుడు

పూర్తయ్యేదాకా విశ్రమించరు. కొన్ని పాత్రల కోసం ప్రత్యేక ఆహార నియమాలు పాటించేవారు. అవసరమైతే కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం ఆయనకే చెల్లింది. కథానాయకుడిగానే కాకుండా ప్రతినాయకుడిగానూ తన నటనా వైదుష్యాన్ని చూపించిన వ్యక్తి ఎన్టీఆర్. అందుకు ఉదాహరణ రాముడి పాత్ర, రావణుడి పాత్ర. రావణబ్రహ్మలోని విశేషాలన్నింటినీ ఎన్టీఆర్ తన నటన ద్వారా చూపించారు. అలాగే శ్రీకృష్ణుడి పాత్ర పోషించారు, ధుర్యోధనుడి పాత్ర పోషించారు... ఆయనకు ధుర్యోధనుడు అనడం ఇష్టం ఉండదు... సుయోధనుడు అంటుంటారు. ధుర్యోధనుడిలోని మంచి లక్షణాలు ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా బయటికి తీసుకువచ్చారు. ఎన్టీ రామారావు స్ఫురద్రూపి, అందగాడు. ఎంతో ఆకర్షణీయంగా, ఎంత సేపు చూసినా ఇంకా చూడాలనిపించే రూపం ఆయనది. ఆ అదృష్టం అందరికీ రాదు... వేషం వేసినా, వేషం వేయకపోయినా రామారావు రామారావే... ఆయనకు ఆయనే సాటి. సినీ నటులకు బిరుదులు ఇవ్వడం సాధారణ విషయం. అభిమానులు తమ ఆరాధ్య నటులను పొగుడుకుంటారు. ఎన్టీఆర్ ను విశ్వవిఖ్యాత నట సార్వభౌమ అంటారు... ఆయన నటన ప్రపంచవ్యాపితం... ఇది వాస్తవం. తెలుగువారి ప్రతిభను ప్రపంచవ్యాప్తం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. డైలాగులతో ఆయన చేసే స్వర విన్యాసం, హావభావాలతో చేసే నట విన్యాసం... ఈ రెండు కూడా అద్భుతమైనవి. ఎవరూ ఇష్టపడని బృహన్నల పాత్రను అద్భుతంగా పోషించారు. అదే సమయంలో అర్జునుడిగానూ నటించారు. శ్రీకృష్ణుడిగా, ధుర్యోధనుడిగా... ఇలా ఏ పాత్ర పోషించినా, ఆ పాత్రలో అలా నిలిచిపోయారు.ఓసారి ఆచార్య రంగా గారు ఆసక్తికర విషయం చెప్పారు. ఆయన తన సేవకుడిని ఓటేసి రమ్మని పంపారట. హస్తం గుర్తుపై ఓటేసి రమ్మని చెప్పాడట... కానీ ఓటేసి వచ్చిన తర్వాత అతను నక్కి నక్కి నడుస్తున్నాడట. చెయ్యి గుర్తుకు ఓటు వేశావా అని అడిగితే... ఆ గుర్తుకే ఓటు వేయబోతే... సైకిల్ గుర్తుకు ఉన్న చక్రంలో శ్రీకృష్ణుడు కనిపించి సైకిల్ కు ఓటేయమని చెప్పాడయ్యా... సైకిల్ కు వేశాను అని ఆ సేవకుడు చెప్పాడట. అంటే... శ్రీకృష్ణుడు ఎలా ఉంటాడో మనం చూడలేదు... శ్రీకృష్ణుడు అంటే ఇలా ఉంటాడు అని రామారావు రూపం ప్రజల్లోకి వెళ్లిపోయింది. దానికి కారణం ఆయన ప్రదర్శించిన నటనా కౌశలం. ఇవాళ ఆయన వజ్రోత్సవం జరుపుకుంటున్నాం. గ్రామాల్లో ఎన్టీవోడు అని పిలుచుకునేవారు. పౌరాణిక పాత్రల్లో పరకాయప్రవేశం చేశారు. చిన్న వయసులోనే భీష్ముడి పాత్ర పోషించారు. అంతేకాదు, తాను మెచ్చిన మహనీయుల పాత్రలను అందంగా చెక్కి మనముందుంచే ప్రయత్నం చేశారు. శ్రీనాథ కవిసార్వభౌమ చిత్రంలో నటించి మెప్పించారు. శ్రీనాథుడి పేరుతో సినిమా తీయడం అంత సులభం కాదు. చరిత్రలో తనకు నచ్చిన పాత్రల్లో నటించి మెప్పించడం ఆయనకే చెల్లింది. ఆయనకు తెలుగు భాషపై ఉండే అభిమానం నాకు బాగా నచ్చుతుంది. ఆయన తాను స్థాపించిన పార్టీకి కూడా తెలుగుదేశం అని పెట్టుకున్నారు. అప్పట్లో అందరూ... తెలుగుదేశం ఏంటని ఆశ్చర్యపోయారు. అప్పట్లో నన్ను అడిగారు... మీరు తెలుగుదేశంలో చేరతారా అని... లేదయ్యా, నేను భారతదేశంలోనే ఉంటాను అని చెప్పాను. కానీ పార్టీ పెట్టి కొన్ని నెలల్లోనే కాంగ్రెస్ ను మట్టికరిపించి అధికారంలోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మొట్టమొదటగా ఓడించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కింది. ప్రాంతీయ పార్టీలను ఏకం చేసి నేషనల్ ఫ్రంట్ పేరిట ఢిల్లీలోనూ కాంగ్రెస్ పెత్తనాన్ని సవాల్ చేశారు. వెనుకబడిన వర్గాలను కూడా ప్రోత్సహించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారు. ఎన్టీఆర్ కారణంగా ఒక తరం వారు రాజకీయాల్లోకి కొత్తగా వచ్చారు. రామారావుకు ఆడపడుచులపై అభిమానం ఉండేది. అందుకే వారికి ఆస్తి హక్కు కల్పించారు... ఈ విషయాన్ని చరిత్ర మర్చిపోదు. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు ఆయన ఘనతే. అంతేకాదు, అవినీతిపరుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచారు. అక్రమార్కుల పాలిట ఆయన చండశాసనుడు. ఒకరకంగా చెప్పాలంటే ఆయన తక్కువ వయసులోనే అర్ధంతరంగా వెళ్లిపోయినట్టు భావించాలి. ఇది తెలుగు ప్రజలకు తీరనిలోటు. ఆయన జీవిత చరిత్రను ఒక పాఠ్యాంశంగా తీసుకురావాలి. అందులో ఎలాంటి తప్పులేదు... దీన్ని రాజకీయంగా ఎవరూ తప్పుబట్టే అవకాశం లేదు. రామారావు రాజకీయాలకు అతీతంగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయారు" అని వెంకయ్యనాయుడు వివరించార్రూ

## కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయని చెత్త పాలన మీద వైసిపి పై మంత్రి నాదెండ్ల విసుర్లు



**అమరావతి:** గత సీజన్లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారుపౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ . సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట వైఎస్సార్సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని తెలిపారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని వ్యాఖ్యానించారు.వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**గత రెండు నెలల నుండి భైంసా మండలంలోని దేగాం గ్రామంలో వేర్వేరు కారణాలతో పదిమందికి పైగా ఆత్మహత్యలకు పాల్పడడం, వేర్వేరు కారణాలతో పలువురు మృతి చెందడంతో 12 మృతుల కుటుంబా లను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శిం చారు. అన్ని పేద కుటుంబాలు కావడంతో ఇంటింటికి వెళ్లి వారిలో మనోధైర్యాన్ని నింపి, నేనున్నానని భరోసా కల్పించారు. ఆత్మహత్యలకు కారణాలేంటో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో ఆయన కాలినడక బాట పట్టి తిరిగారు. పేద కుటుంబాలకు పరామర్శించి, భరోసా కల్పించడం పట్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎమ్మెల్యే పటేల్ కు కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబాలకు ఎమ్మెల్యే పటేల్ తన వంతుగా సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే వెంట బిజెపి నియోజకవర్గ నాయకులు సొలంకి భీంరావ్, కుంటాల మండల నాయకులు వెంగల్ రావ్, స్థానిక నాయకురాలు బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కో ఆర్డినేటర్ సిరం సుష్మ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప, నాయకులు కిష్టన్న, చంద్రకాంత్ పటేల్, భోజరాం పటేల్, పోల్కం సాయి, రాము, గంగాధర్, గణపతి, పోతయ్య, రవి,గంగారాం,శారదా,తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ను బాధితురాలికి అప్పగించిన బాలానగర్ పోలీసులు



**కూకట్పల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**అమీర్పేట్ నుండి బాలానగర్ కి రాపిడో ఆటోలో ప్రయాణించిన మహిళా తన మోటారోళ్ల ఏడ్జి 50 ఫోన్ ని తెలియకుండా ఆటోలో మర్చిపోయింది, తర్వాత గమనించిన బాధిత మహిళా మీనా వెంటనే బాలానగర్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు పై స్పందించిన క్రైమ్ పోలీసులు ఆనంద్ అతని బృందం రాపిడో కాల్ సెంటర్ సహకారంతో ఓ గంట వ్యవధిలో చక్కచక్యంగా వ్యవహరించిన ఆటో ను గుర్తించి బాధిత మహిళాకు తన మొబైల్ ని బాలానగర్ పోలీసులు అప్పగించారు.కొద్ది గంటల వ్యవధిలోనే మొబైల్ను తిరిగి అందించడంపై ఆ మహిళతో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణ ను సీఐ నర్సింహా రాజు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐ ఎం ఈ ఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని, భాదితులు పోలీస్ స్టేషన్ కి రాలేకపోయే పరిస్థితిలో ఉంటే సెయిర్ పోర్టల్ లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**మండల కేంద్రమైన ముధోల్లోని శ్రీ పశుపతినాథ్ శివాలయ మండపంలో శనివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యం లో మహాపడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగ నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచా మృతాలతో అభిషేకించారు. గణపతి, సుబ్రహ్మణ్యం, కుమారస్వామి చిత్రపటాలను అలంకరించారు. గురుస్వామి బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప మాల ధారణ మోక్షానికి మార్గమని తెలిపారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో సకల రోగాలు దూరం అవుతాయని వెల్లడించారు. నియమనిష్టలతో అయ్యప్ప మాలను ధరించిన వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ పరిసర ప్రాంతం మారుమోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు భీక్షను ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం స్వీకరించడానికి ప్రజలు సైతం భారీ సంఖ్యలు తరలివచ్చారు. పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలోని అయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములు సైతం హాజరయ్యారు. మహాపడి పూజలో అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గురుస్వాములు పోతన్న యాదవ్, వరగంటి వినయ్ కుమార్, రోళ్ల బాలాజీ (18వ నరికేళ ), గురు స్వాములు అనిల్, శ్రీనివాస్, గంగాధర్, సతీష్, దత్తు, రవి గౌడ్, సునీల్, రాజు స్వామి, గంగాధర్ నరహరి, తానూర్, భైంసా, కుభీర్, లోకేశ్వరం, కుంటాల, మండలాలకు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు గోపిడి గంగారెడ్డికి ఘన నివాళి



ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 14 : ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు ముధోల్- నిర్మల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గోపిడి గంగారెడ్డి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్నాథ్ రెడ్డి ఘన నివాళులర్పించారు. శనివారం ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామంలో గోపిడి గంగారెడ్డి 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు- కర్షకుల సమస్యలపై నిరంతరంగా నిర్మల్- ముధోల్ నియోజకవర్గంలో పోరాడారని తెలిపారు. రెండు నియోజకవర్గాల్లో ప్రజాభిమానంతో గెలుపొంది సేవ చేశారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా రాజ్యాంగానికి అనుగుణంగా ముందుకు నడిచిన వ్యక్తి గోపిడి గంగారెడ్డి అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని వెల్లడించారు.

# నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారంతో భోజనాన్ని అందించాలి

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే (జామ్ గావ్) స్కూల్లో భోజన మెనూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనా ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నదని, అందుకు తగిన విధంగా విద్యా ఫలితాలు ఉండాలన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసి విద్యార్థులలో పౌష్టికాహార లోపం లేకుండా ఉండేలా మధ్యాహ్న భోజనంలో ప్రతీ రోజు పౌష్టికాహారంతో పాటు ప్రత్యేక మెనూను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, దీంతో పాటు అంతేకాక చిక్కిలు కూడా అందిస్తున్నది, నిర్దేశించిన మెనూను ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. తాను తన నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తన పరిశీలనలో తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కిచెన్ ని పరిశీలించి వంట సరుకుల నాణ్యత, కోడిగుడ్ల పరిమాణం, చిక్కిల ను, భోజనం నాణ్యత ను, కిచెన్ లో పరిశుభ్రతను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యా ర్థుల సంఖ్య, తో పాటు వండిన ఆహారం పరిమాణంలను ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆహారం వండే విధానం, మెనూ ప్రకారం పిల్లలకు అందిస్తు న్నారా లేదా అని కూడా పరిశీలించాలన్నారు. విద్యార్థు లకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశు భ్రతను కూడా తెలియజేయాలని, భోజనానికి ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని తెలియజేస్తూ పరిశీలిం చాలన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. విద్యా కానుక కింద అందించిన



బ్యాగ్ లు, పాఠ్య పుస్తకా లు, నోటు పుస్తకాలు అందరికీ అందాయా అని విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను గురించి కూడా విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యా శాఖాధికారులు కూడా తరచూ తమపరిధిలోని పాఠశాలలను ఆకస్మిక తనికి చేయాలనీ సూచించారు.

# దళారి వ్యవస్థను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు

## మున్నూరు కాపు మహిళా మ్యాక్స్ బృందం

**కూకట్పల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :** రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి నేరుగా వినియోగదారు లకు నిత్యావసర వస్తువులు అందేటట్లు , వ్యవసాయ ఉత్పత్తులకు వాల్యూ ఆడిసన్ చేసీ స్వయం ఉపాధి పొందేటట్లు ,సొసైటీ లను ప్రోశ్చహించే విదంగా కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం లోని పలువురు మంత్రులు బండి సంజయ్ సహాయ హోమ్ శాఖ మాత్యులు, గిరి రాజ్ చౌహన్ జాఉలి శాఖ మంత్రివర్యులు, వద్ది రాజు రవి చంద్ర ఎంపీ లను కలిసిన మున్నూరు కాపు మహిళా పరిస్పర సహాయ సహకార సొసైటీ ( మున్నూరు కాపు మహిళా మాక్స్ ) ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మాట్లాడుతూ రైతులు అరుగాలం ఎండననక వానననక పక్రుతి వైపరీత్యాలని తట్టుకొని, పంటల పండిస్తే గిట్టుబాటు ధర రాక ,మధ్య దళరిలా చేతిలో మోసపోతున్నారు. ప్రభుత్వ మే మధ్య దళరిలా చేతిలో మోసపోకుండా ప్రత్యన్మాయా వ్యవస్థల ను ప్రోచాహించాలని చెప్పారు. మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటీ ద్వారా రైతుల పంటలను గిట్టుబాటు ధర ఇచ్చి, కొని, నేరుగా వినియోగదారులకు నిత్యావసర వస్తువులు అందిస్తూ, అటు రైతులకు ఇటు వినియోగదా రులకు కల్తీ లేని వస్తువులు అందించాలనే లక్ష్యం తో ఏర్పడింది అని వారు చెపుతు, రైతులను ప్రత్యమ్నాయ వ్యాపారల వైపు మల్లించే విదంగా కూడా కృషి చేస్తుంది అని వారన్నారు.ఈ ప్రతినిధి బృందం మున్నూరు కాపు మహిళా మాక్స్ చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్



ఆధ్వర్యంలో ఉప్పు రవీందర్ పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, పెండల సంపత్ పటేల్,పర్వత సతీష్ పటేల్, చిందం మహేందర్ పటేల్, మీడివెల్లి, సంపత్ పటేల్ ,మట్టి బాలరాజు పటేల్ తో పాటు సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



## కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్లో, గురుకులాలు, మైనారిటీ స్కూల్స్ ,కాలేజీలలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు రూపొందించిన కామన్ డైట్ కార్యక్ర మంలో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ ఇన్స్టి ట్యూషనల్ ఎడ్యుకేషన్ స్కూల్ అండ్ కాలేజ్ లో కామన్ డైట్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించా రు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి హాస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా శనివారం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచింద న్నారు. పాఠశాలలో చదివే



విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుదన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలని సూచించారు.కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మైనారిటీ రెసిడెన్షియల్ పరిసరాలను, కిచెన్, క్లాస్ రూమ్స్, వాటర్ ప్లాంట్, వాష్ రూమ్స్ ను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలోని విద్యార్థు లు,వారి తల్లిదండ్రులతో కలిసి ఎస్పీ భోజనం చేశారు.చీఫ్ మినిస్టర్ కప్ -2024 వివిధ ఆటల్లో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపాల్ మోహన్, సి.ఐ నిరంజన్ రెడ్డి , ఎస్.ఐ అనిల్ మరియు ఉపాధ్యాయలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలి

## మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు

**మెట్ పల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర రావు మాట్లాడుతూ.. కోర్టులలో పెండింగ్ కేసులు లను కక్షిదారులు లోక్ అదాల త్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని తద్వారా ఖర్చులు ఆదా చేసు కోవచ్చని తెలిపారు ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండిం గ్లో ఉన్నటువంటి పలు సివిల్ క్రిమినల్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు ఈ కార్యక్ర మంలో మెట్పల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ డి.ఎస్.పి రాములు కమిటీ సభ్యులు



వెంకటస్వామి శంకర్ రెడ్డి ఏజిపి హఫీజ్ ఉపాధ్యక్షుడు రాంబాబు న్యాయవాదులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ శేఖర్ భానుమూర్తి జగన్ మానస రమేష్ సునీల్ ప్రతాప్ భూషణ్ రాజేశ్వర్ వెంకటేష్ సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై లు కిరణ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ హాస్టల్ తనిఖీ చేసిన మండల అధికారులు

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**బాసరలో ని బీసీ హాస్టల్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల తాసిల్దార్ పవన్ చంద్ర మరియు ఎస్ఐ గణేష్ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో డైట్ చార్జీలు 40% పెంచారని తెలియజేశారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, తనిఖీ లో ఉన్నతాధికారుల తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీకి, న్యాయమూర్తి చిత్ర పాటలకు పాలాభిషేకం



**మహబూబాబాద్ ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**ఓ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు ఇప్పిస్తామంటూ దళారి తీసుకున్న రెండు లక్షల రూపాయలను తిరిగి ఇప్పించి లోక్ అదాలత్ లో ఇరువురి కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరింప జేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి తిరుపతి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని జిల్లా కోర్టు ఎదుట చోటు చేసుకుంది. కురవి మండలం గుండ్రాతి మడుగు (విలేజ్ ) కు చెందిన పత్తి వెంకన్న తన కుమారుడికి హైదరాబాదులోని ఓ ఇం జనీరింగ్ కళాశాలలో సీటు కోసం మేడ్చల్ కు చెందిన కొండల్ రెడ్డి అనే దళారికి 2 లక్షల రూపాయలు ఇచ్చాడు. సీటు ఇప్పించక పోగా తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వక పోవడంతో బాధితుడు కురవి పోలీస్ స్టేషన్ లో అతని పై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తో ఎస్.ఐ సతీష్ బాధ్యతా యుతంగా వ్యవహరించి దళారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశాడు. ఈ రోజు జిల్లా కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ లో ఇరువురి కక్షి దారుల మధ్య రాజమార్గం ద్వారా డబ్బులను ఇప్పించి కేసును పరిష్కరించాడు. దీంతో ఎస్పీ, న్యాయమూర్తుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించానని బాధితుడు తెలిపారు.


## కనీస వేతనాలను నిర్ణయించే బోర్డులో అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలి




**గోదావరిఖని ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**భారత కార్మిక సంఘాల సమస్య.(ఐఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ... వై ఎస్ రాజశేఖర రెడ్డి హయంలో నిర్ణయించిన కనీస వేతనాలు తిరిగి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో పది సంవత్సరాల కాలంలో కనీసం పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది.కనీస వేతనాలను సవరించి,75 షెడ్యూల్డ్ రంగాలకు సంబం ధించిన జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయలేదు.పైగా కనీస వేతన ఛైర్మెన్ ను మాత్ర మే నియమించింది.సభ్యులను నియమించకుండ కాల యాపన,నిర్లక్ష్యంగా వ్యవహరించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కనీస వేతన సవరణ చట్టం సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీ ఓ లను విడుదల చేయాలని,కనీస వేతన బోర్డులో కార్మిక సంఘాలతో నియమించాలని డిమాండ్ చేస్తున్న కాని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కనీస వేతన బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా చేసి,కేవలం ఐ ఎన్ టీ యు సి, ఏ ఐ టీ యు సీ.లను మాత్రమే నియమించడం కార్మికులకు అన్యాయం చేయడమేన ని,ఇది అప్రజాస్వామిక చర్య అని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ స్పష్టం చేస్తుందన్నారు.ప్రభుత్వాలు ఎంత సేపు కార్మికులకు అన్యాయం చేయడం కోసమే ప్రయత్నిస్తాయి.ఇలాంటి పరిస్థితులలో కార్మిక సంఘాలు మాత్రమే కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతాయని అన్నారు.కనీస వేతన బోర్డు లో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకుండా కేవలం ఐ ఎన్ టీ యు సీ, ఏ ఐ టీ యు సీ.లకే అవకాశం ఇవ్వడం సరైంది కాదని, పై రెండు సంఘాలతో పాటు మిగతా కార్మిక సంఘాలకు కూడా విధిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఐ ఎఫ్ టి యు స్వతంత్రంగా,ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఐక్యంగా ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తుంది.ఈ ప్రెస్ మీట్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, ప్రవీణ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు బాండ్ రాసిచ్చారు.. నేడు మాట నిలబెట్టుకొన్నారు..!




₹. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
AL 088545
Congress.MLA. Candidate

### 22 కోట్ల అంచనాతో గంగాపూర్ బ్రిడ్జి నిర్మాణనికి శంకుస్థాపన

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**నిర్మల్ జిల్లా కడెం నది పరవళ్లు తొక్కుతు గంగాపూర్ తో పాటు పరిసర గ్రామాల ప్రజల రాక పోకలకు అడ్డంకిగా మారింది. వాగు పై బ్రిడ్జి నిర్మించాలని దశబ్దాలా నుంచి ఇక్కడి ప్రజలు అనేక పోరాటాలు చేశారు. రాజకీయ నాయకులను నిలదీశారు. అయినా ఫలితం లేకుండపోయింది.అనేక మంది ఎమ్మెల్యే లు మారిన పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యం లోనే గత ఏడాది శాసన సభ ఎన్నికలు వచ్చాయి.కాంగ్రెస్ అభ్యర్థి గా బరిలో దిగిన వెడ్మ భోజ్జు పటేల్ ఆ గ్రామానికి వెళ్లారు. అయితే షరా మామూలుగానే గ్రామస్థులు బ్రిడ్జి సమస్య అయన దృష్టికి తీసుకొచ్చారు. బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తే ఊరు ఊరంతా మీ వెంట ఉంటామని అందుకు లిఖిత పూర్వకంగా బాండ్ పేపర్ రాసివ్వాలని షరతు పెట్టారు. నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వెడ్మ భోజ్జు పటేల్ వెంటనే స్పందించారు. వంద రూపాయల స్టాంప్ పేపర్ పై రాసిచ్చారు. తాను గెలిచిన ఏడాది లోనే బ్రిడ్జి నిర్మాణనికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్థానని హామీ ఇచ్చారు. అనుకున్నట్టే మాట నిలబెట్టుకొన్నారు. ప్రభుత్వం తో చర్చలు జరిపి, క్షేత్ర స్థాయి పరిస్థితులు వివరించి బ్రిడ్జి నిర్మాణానికి రూ.22కోట్ల 15 లక్షలు మంజూరు చేయించారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాది కాలంలోనే మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ను ఈ ప్రాంత ప్రజలు అభినందించారు. చేయాలని,కనీస వేతన బోర్డులో కార్మిక సంఘాలతో నియమించాలని డిమాండ్ చేస్తున్న కాని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కనీస వేతన బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా చేసి,కేవలం ఐ ఎన్ టీ యు సి, ఏ ఐ టీ యు సీ.లను

మాత్రమే నియమించడం కార్మికులకు అన్యాయం చేయడమేన ని,ఇది అప్రజాస్వామిక చర్య అని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ స్పష్టం చేస్తుందన్నారు.ప్రభుత్వాలు ఎంత సేపు కార్మికులకు అన్యాయం చేయడం కోసమే ప్రయత్నిస్తాయి.ఇలాంటి పరిస్థితులలో కార్మిక సంఘాలు మాత్రమే కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతాయని అన్నారు.కనీస వేతన బోర్డు లో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకుండా కేవలం ఐ ఎన్ టీ యు సీ, ఏ ఐ టీ యు సీ.లకే అవకాశం ఇవ్వడం సరైంది కాదని, పై రెండు సంఘాలతో పాటు మిగతా కార్మిక సంఘాలకు కూడా విధిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఐ ఎఫ్ టి యు స్వతంత్రంగా,ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఐక్యంగా ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తుంది.ఈ ప్రెస్ మీట్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, ప్రవీణ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, టీపీసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ , పార్లమెంటు ఇంచార్జి ఆత్రం సుగుణక్క , తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ , మాజీ ఎంపీ సోయం బాపూరావ్ , బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి , బోథ్ స్పోక్స్ పర్సన్ చంటి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొమరం సత్యవతి కోటేష్, వైస్ చైర్మన్ గా శేషా రావు లు ప్రమాణస్వీకారం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ని కొత్త వ్యవసాయ కమిటీ పాలకవర్గాన్ని సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన వారిని శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి.. తప్పక తినండి..!

అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు.అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

## ప్రహరి నిర్మాణానికి రమాబాయి మహిళ సంఘం చేయూత



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**మండల కేంద్రమైన ముధోల్ లోని అంబేద్కర్ నగర్లో కమ్యూనిటీ హాల్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణానికి రమాబాయి మహిళా సంఘం సభ్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా రూ.24320లు సభ్యులకు అందించారు. సందర్భంగా అంబేద్కర్ నగర్ పెద్దలు మాట్లాడుతూ మహిళలు తమ వంతు బాధ్యతగా ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రకాంత్ ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ కోశాధికారి సుదర్శన్ సలహాదారులు ప్రకాష్ వాగ్మారె, బౌద్ధ ఉపాసకులు రామారావు వాగ్మరె, నారాయణ వాగ్మారె, రమేష్ బాబు వాగ్మారె, గంగాధర్ గద్పలే, మహాదు, భోజరామ్, రమాబాయి మహిళా సంఘం సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### విజయ్ కుమార్ అక్రమ సస్పెన్సన్ ఎత్తి వేయాలి

### 16 న టిపిజాక్ ఆధ్వర్యంలో ధర్నా



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**ప్రధానోపాధ్యాయులు ఆరేపల్లి విజయ్ కుమార్ అక్రమ సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 న సోమవారం ఉదయం పది గంటలకు జిల్లా విద్యాశా ఖాధికారి కార్యాలయం (కలెక్టరేట్) ముందు జరిగే ధర్నాకు పెద్దఎత్తున ప్రజలు ఉపాధ్యాయులు తరలిరావాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా కన్వీనర్ 1104 విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రాజు పిలుపు నిచ్చారు. ఇథనాల్ ప్లాంట్ కోసం ప్రజలు స్వచ్ఛందంగా పోరాటం చేస్తున్న సందర్భంగా మద్దతు ఇస్తున్నారనే నెపంతో విజయకుమార్ ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. ప్రజలకు- విద్యార్థులకు ఎప్పుడూ తలలో నాలుకలా వారి సంక్షేమం కోసం నిత్యం కృషి చేసే విజయ్ కుమార్ పై కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## లోక్ అదలత్ లో 1630 కేసులు పరిష్కారం



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన లోక్ అదలత్ లో రాజకీ కుదిరిచిన 1630 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ తెలిపారు. సివిల్ 2, క్రిమినల్ 1565, ఫ్రీ లిటిగేషన్ 63, కేసులు పరిష్కరించి నట్లు వెల్లడించారు. కక్షి దారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు.

## మోకాళ్లపై కూర్చుని నిరసన



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డీవో ఆఫీస్ ముందు మొక్కలపై కూర్చోనీ నిరసన వ్యక్తం చేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె శనివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా కాంట్రాక్ట్ ఉద్యోగ ఉపాధ్యాయులు మొక్కలపై కూర్చో ని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్నారని వాపోయారు

## కొత్త డైట్ మెనూను ఆవిష్కరించిన ఏఎస్పీ




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ఆవిష్కరణ లో భాగంగా శనివారం భైంసా పట్టణంలోనీ మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పి అవినాష్ హాజరయ్యారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం పెంపు, కాస్మటిక్ చార్జీలు 200 శాతంపెంచడం జరిగింది. ఆకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత స్థాయి రాణించాలని కోరారు

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శనివారం 14 డిసెంబర్ 2024

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సీతక్క

**విద్యా బలమైన ఆయుధం, విద్యా ప్రాముఖ్యతను**

**గుర్తించి ప్రతీ ఒక్కరూ చదువుకోవాలి**

**మంత్రి సీతక్క పిలుపు**






**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**రాష్ట్రమంతటా ఏకరీతి ఆహార ప్రణాళికను రూపొందించి ఘనంగా శనివారం ప్రారంభించుకోవడం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దనసరి అనసూయ అన్నారు.శనివారం. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లక్కంపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల లో నూతన డైట్ మెనూ , హ్యాండ్ బుక్ ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.మంత్రి సీతక్క తో పాటు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, శాసన సభ్యులు జాదవ్ అనిల్ ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, ప్రజాప్రతినిధులు, తదితరుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, డైట్ మెనూ ను ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి సారించి , విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది, ముందు తరాలకు ఆదర్శంగా నిలిచేందుకు విద్యార్థులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నదని అన్నారు. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బల మైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అలాగే విద్యా బలమైన ఆయుధమని విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని , విద్యా రాజ్యాం గం కల్పించిన హక్కు అని ఉచిత విద్యను అందించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించినందులకు కారణం పెంచిన ఛార్జీల పెంపు పై వివరించేందుకేనని అన్నారు.వసతి గృహాల్లో విద్యార్థుల్లో ఉండడం వలన ప్రేమానురాగాలు పెరుగుతాయని, అలాగే పెద్దలు, తల్లిదండ్రుల పైన గౌరవ మర్యాదలు, విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని అలవర్చుకో వాలని సూచించారు సంస్కారం లేని విద్య నిష్ప్రయోజ నం అని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా రాష్ట్రంలో పండుగ వాతావరణంలో ప్రారంభించుకున్న మని తెలిపారు.కొత్తగా రూపొందించిన రోజూ వారి ఆహార పట్టిక (మెనూ) నెలలో ఒక్కోవారంలో రోజువారీగా అందిం చే ఉదయం , సాయంత్రం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం లో అందజేయవలసిన ఆహార పదార్థాల వివరాల ను కొత్త మెనూ లో పొందుపరిచారు. ఈ ఏడాది నవంబర్ 1 వ తేదీ నుండి 40 శాతం నకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ 200 శాతం పెంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా , 8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండ గా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు. గతం లో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగ తి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175, 8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు.బాలురకు 3వ తరగతి నుండి 7 వ తరగతి వరకు 62 నుండి 150 రూపాయలకు కాస్మో టిక్స్ చార్జీలు, 8 నుండి 10 వ తరగతి ఆపై బడిన వయ సు వాటికి 62 నుండి 200 కు పెంచడం జరిగిందనీ తెలిపారు.జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ కొత్త డైట్ మెనూ అమలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.133 విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందనీ అన్నారు.దీనికి సంబంధించి ఇంఛార్జి అధికారు లను నియమించడం జరిగిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఐటిడిఏ పీవో ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ , ప్రజాప్రతినిధులు, అధికా రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో యూనిఫామ్ డైట్ కార్యక్రమం

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాలలో యూనిఫాం డైట్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం వివిధ గురుకులాల్లో ఏకకాలంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల ప్రాజెక్టు అధికారి సత్యానంద్ స్వామి (ఎంపిఓ), ఈవో సూర్య ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు బ్యాండ్ మేళాలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ప్రభుత్వం సదరు పాఠశాలలో కల్పించిన మౌలిక సౌకర్యాలు, కిచెన్, డైనింగ్ గదులను విస్తృతంగా పరిశీలించారు. ఆ తర్వాత కళాశాల, పాఠశాలలోని అన్ని తరగతులను సందర్శించి విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ వసతుల సద్వినియోగం పట్ల ఆరా తీశారు. అనంతరం డైట్ మెనూ బోర్డును పాఠశాల సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిఒ సత్యానంద్ స్వామి మాట్లాడుతూ... ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలను ప్రస్తుత రేటు నుండి 40 శాతానికి పెంచిందని, అలాగే 16 సంవత్సర తర్వాత కాస్మెటిక్ చార్జీలను 200% కంటే ఎక్కువ పెంచిందని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని పేద, సామాజిక, ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన వివిధ విద్యార్థుల పోషక అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని అన్నారు. అందుకు విద్యార్థులు సైతం బాధ్యతతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ల ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టనుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం, డైట్ తయారీ సర్వింగ్ మెథడాలజీని ప్రారంభించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు మంచి పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించగలుగుతున్నామని తెలియజేశారు. కామన్ డైట్ మెనూ, యూనిఫామ్ ప్రిపరేషన్, స్టోరేజ్, కిచెన్, డైనింగ్ క్రమబద్ధీకరణ పట్ల ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న కామన్ డైట్



మెనూ విధానాన్ని స్వాగతిస్తున్నామని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇది ఎంతగానో దోహదం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అంతకుముందు మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్, స్వాగత నృత్యాలు ఎంతగానో అలరించాయి. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి సామూహిక భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ బాయ్స్ -1 మైనారిటీ గురుకుల పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ హమీద్, ఇచ్చోడ ఈఓ సూర్య ప్రకాష్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షకు ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు

**- డిసెంబర్ 15 మరియు 16వ తారీకులలో గ్రూప్ 2 పరీక్షలు**

**- జిల్లాలోని 29 సెంటర్ల నందు పరీక్ష రాస్తున్న 10428 అభ్యర్థులు**

**- అభ్యర్థులు సూచించిన నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి**

**- అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వారా హాజరు విధానం**

**- పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (సెక్షన్ 144) అమలు**

**- 300 మంది పోలీసు సిబ్బందితో గ్రూప్ 2 పరీక్ష**



ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :డిసెంబర్ 15 మరియు 16వ తారీకులలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తం గా 29 సెంటర్ల నందు 10428 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పరీక్ష సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ తరపున పూర్తి ఏర్పాట్లు చేసిన ట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....పరీక్షా కేంద్రా ల వెలుపల భాగంలో పోలీస్ యంత్రాంగం విధులను నిర్వర్తిస్తుందని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు సూచించబడిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందే చేరుకునేలా ఉండాలని, పరీక్షా కేంద్రంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని లేని వారిని లోనికి అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు గూమి కూడి ఉండకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుం డా చూసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్ లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 29 కేంద్రాల నందు 10,428 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యాలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన ఐదు రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద డిఎఫ్ఎండి, హెచ్ హెచ్ ఎం డి లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియ జేశారు. పట్టణంలో అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలకు సంబంధించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డైల్-100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## లోక్ అదాలత్ కు భారీ స్పందన



**1771 కేసుల పరిష్కారం**

**334 ఎఫ్ఐఆర్ 25 ఈ పెట్టి, 1373 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం**

**39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ 8,46,764 తిరిగి అందజేత**

**లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు**

**తెలిపిన జిల్లా ఎస్పీ**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 14 :** డిసెంబర్ 14న జరిగిన జాతీయ లోక్దాల కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 1732 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 334 పరిష్కరించగా, 25 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1373 ఉండగా వాటికి రూ 13,73,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 39 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 8,46,764/- డబ్బును తిరిగి వారికి అందించడానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరిం చినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన డి సి ఆర్ బి డి ఎస్ పి బి సురేందర్ రెడ్డి, ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డిఎస్పి హసిబిల్లా, సిబ్బంది హకీం, వెంకటమ్మ, సుభాష్ యాదవ్, శేఖర్, వెంకటేష్, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సెడ్నేయా జైలు: 'ఎటుచూసినా ఉరితాళ్లు, రోజుకు 50 మందిని ఉరి తీశారు..

సిరియాలో బషర్ అల్ అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో దేశంలోనే అత్యంత క్రూరమైన జైలుగా ముద్రపడిన సెడ్నేయాకు పెద్ద ఎత్తున జనం వస్తున్నారు.రాజధాని డమాస్కస్‌కు ఉత్తరాన 30 కిలోమీటర్ల దూరంలోని ఒక చిన్న పట్టణంలో 1980ల ప్రారంభంలో ఈ జైలు ఏర్పాటైంది. తమ పాలనను వ్యతిరేకించిన వారిని దశాబ్దాలుగా అసద్ కుటుంబం ఈ జైల్లో నిర్బంధించేది.ఈ జైలును హక్కుల సంస్థలు 'మానవ కబేళా'గా అభివర్ణించాయి. ఈ జైలులో 2011 సిరియా అంతర్యుద్ధం నాటి నుంచి వేలాది మంది నిర్బంధానికి, హింసకు గురయ్యారు.ఇక్కడ ఎంతో మందిని ఉరితీశారు.

సెడ్నేయా జైలును చాలా రహస్యంగా ఉంచారు, గతంలో ఎప్పుడూ ఈ జైలు లోపలి చిత్రాలు బయటికి రాలేదు.అక్కడ పనిచేసిన మాజీ గార్డులు, ఖైదీలు చెప్పిన వివరాల ఆధారంగా ఆ జైలు ఎలా ఉండేదో తెలిసేది.కానీ, హక్కుల సంఘాలు, అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ సమాచారం ప్రకారం.. ఈ జైలు అసద్‌ల క్రూరమైన అణచివేతకు చిహ్నమని చెప్పొచ్చు.దశాబ్దాల పాటు సిరియన్ మిలటరీ పోలీస్, ఇంటెలిజెన్స్ నిర్వహణలో ఉంది ఈ జైలు. దీని నిర్మాణం 1980లలో ప్రారంభంలో మొదలైంది. సుమారు 1.4 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ జైలులో 1987 నుంచి ఖైదీలను నిర్బంధించడం ప్రారంభమైంది. బషర్ తండ్రి హఫీజ్ అల్ అసద్ పాలనలో తొలిసారి ఖైదీలను ఈ జైలుకి తరలించారు.ఈ జైలులో ప్రధానంగా రెండు బ్లాకులు ఉండేవి. వాటిలో ఒకటి వైట్ బిల్డింగ్. హక్కుల సంఘాలు తెలిపిన వివరాల ప్రకారం.. తమ పాలనపై విధేయత ప్రకటించని సైనిక అధికారులు, బలగాలను ఇందులో నిర్బంధించేవారు. ఆగ్నేయ దిశలో ఎల్ ఆకారంలో ఈ బ్లాక్ ఉంటుంది.రెండోది రెడ్ బిల్డింగ్. దీన్ని ప్రధాన జైలుగా చెబుతారు. తమ రాజకీయ ప్రత్యర్థుల (తొలినాళ్లలో ఇస్లామిస్ట్ గ్రూపుల సభ్యులు)ను నిర్బంధించేవారు. వై ఆకారంలో ఉండే ఈ భవన సముదాయం.. మధ్యలో కేంద్రంలా ఉండి, మూడు భాగాలు ఫ్యాన్ రెక్కల్లా విస్తరించినట్లు కనిపిస్తుంది.

ఈ రెండు భవన సముదాయాల మధ్య కనీసం 10 వేల నుంచి 20 వేల మంది ఉండొచ్చని జైలు నుంచి విడుదలైన ఖైదీలు చెప్పినట్లు హక్కుల సంఘాలు తెలిపాయి.డజన్ల కొద్దీ జైలు గదులు, సీసీటీవీ స్క్రీన్‌లతో నిండిన ఒక పెద్ద నిఘా గది ఉన్నట్లు చూపుతున్న జైలు వీడియోలు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి.2011 సిరియా అంతర్యుద్ధం ప్రారంభమైన తర్వాత బషర్ అల్ అసద్ పాలనకు వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్న వారిని నిర్బంధించడం కోసం వైట్ బిల్డింగ్ నుంచి ఖైదీలను ఖాళీ చేయించారని జైల్లో పనిచేసిన మాజీ గార్డులు చెప్పినట్లు 2017లో విడుదల చేసిన నివేదికలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పేర్కొంది.'2011 తర్వాత సెడ్నేయా సిరియాలో ప్రధాన రాజకీయ జైలుగా మారింది" అని మాజీ అధికారి ఒకరు చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది.రెడ్ బిల్డింగ్‌లో బందీలుగా ఉన్నవారిని తరచూ హింసించేవారని, తీవ్రంగా కొట్టడంతో పాటు రేప్ చేయడం, ఆహారం, వైద్యసాయం అందకుండా చేయడం వంటివి చేసేవారని మాజీ ఖైదీలు సాక్ష్యం చెప్పినట్లు ఆమ్నెస్టీ తన నివేదికలో పేర్కొంది.రెడ్ బిల్డింగ్‌లో ఉన్న ఖైదీలను ఉరి తీసేందుకు వైట్ బిల్డింగ్ కిందనున్న గదికి తీసుకెళ్లేవారని, దానిని వారు "ఎగ్జిక్యూషన్ రూమ్(ఉరితీసే గది)"గా చెప్పారని ఆమ్నెస్టీ తెలిపింది."మధ్యాహ్నం భోజనం సమయానికి ఉరి తీయాల్సిన వారి జాబితా వచ్చేది. ఉరి తీయాల్సిన వారిని బలగాలు బేస్‌మెంట్‌లోని ఒక సెల్‌కు తీసుకెళ్తాయి, కొన్నిసార్లు 100 మంది వరకు ఉండేవారు, అక్కడ వారిని కొట్టేవారు" అని అక్కడి మాజీ గార్డు చెప్పారు.రెడ్ బిల్డింగ్‌లోని బందీలను అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గంటల మధ్యలో అక్కడికి తీసుకెళ్లేవారని ఖైదీలు ఆమ్నెస్టీకి చెప్పారు.ఖైదీల కళ్లకు గంతలు కట్టి, మెట్లు దించుతూ వైట్ బిల్డింగ్‌లో ఆగ్నేయం వైపునున్న "ఉరితీసే గది"కి తీసుకెళ్లి, అక్కడ పది తాళ్లు బిగించి వున్న ఒక మీటర్ ఎత్తైన ప్లాట్‌ఫాంపైకి తీసుకెళ్లి ఉరితీసేవారని చెప్పారు.2012లో ఆ గదిని మరింత విస్తరించినట్లు, మరో 20 ఉరితాళ్లతో రెండో ప్లాట్‌ఫాం నిర్మించినట్లు ఆమ్నెస్టీ పేర్కొంది.అసద్ పాలన అంతమైన తర్వాత రెబల్స్ అనుబంధ మీడియా విడుదల చేసిన ఫుటేజీలో అక్కడి గదుల్లోని డజన్ల కొద్దీ ఉరితాళ్లు కనిపించాయి.2011 నుంచి 2018 మధ్యకాలంలో దాదాపు 30 వేల మందికి పైగా ఖైదీలు ఉరి, చిత్రహింసలు, వైద్యసాయం అందకపోవడం, ఆకలితో అలమటించడం వంటి కారణాలతో చనిపోయి ఉంటారని మానవ హక్కుల సంఘాలు అంచనా వేశాయి.2018 నుంచి 2021 మధ్య కనీసం 500 మందిని ఉరితీసి ఉంటారని ఇటీవల జైలు నుంచి విడుదలైన వారు చెప్పిన దానిని బట్టి అర్థమవుతోందని ది అసోసియేషన్ అండ్ డీటెయినీస్ ఇన్ సిరియా ప్రిజన్ (ఏఎండీఎస్‌పీ) 2022లో తెలిపింది.మృతదేహాల దహనానికి 2017లో అక్కడ ఒక స్మశానవాటికను కూడా నిర్మించినట్లు అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ చెబుతోంది.వైట్ బిల్డింగ్‌కు ఆనుకుని ఉన్న ఒక చిన్న రెక్కలాంటి నిర్మాణాన్ని పైచిత్రంలో చూడొచ్చు.సెడ్నేయా జైల్లో జరుగుతున్న సామూహిక హత్యలను కప్పిపుచ్చే ప్రయత్నాల్లో భాగంగా దీనిని నిర్మించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.అమెరికన్ నిఘా వర్గాలు విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు ఒక నిర్మాణాన్ని చూపుతున్నాయి. అందులో కనిపిస్తున్న చిన్న భవనాన్నే స్మశానవాటికగా మార్చినట్లు వారు చెబుతున్నారు.భవనంపై మంచు కరిగిపోయిన ఆనవాళ్లు కూడా తమ వాదనలకు బలం చేకూరుస్తున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. అప్పట్లో, ఆ జైలులో రోజుకు కనీసం 50 మందిని ఉరితీసి ఉంటారని అంటున్నారు.ఏఎండీఎస్‌పీ 2022లో విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జైలు లోపల అంతర్గత భద్రతను మిలటరీ పోలీసు విభాగం పర్యవేక్షిస్తుండగా, జైలు వెలుపల 200 మంది మిలటరీ సిబ్బందితో పాటు 250 మంది మిలటరీ ఇంటెలిజెన్స్ బలగాలు పెట్రోలింగ్ విధుల్లో ఉండేవి.పాలకులకు అత్యంత విధేయులైన ఆర్మీ మూడో డివిజన్‌లోని 21వ బ్రిగేడ్ బలగాలను జైలు రక్షణ కోసం ఎంపిక చేశారు. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ వర్గమైన అలవైట్ మైనారిటీ వర్గానికి చెందిన వారు ఆ సైనికులకు కమాండింగ్ అధికారులుగా ఉండేవారు.అసద్ పాలన ముగిసిన తర్వాత జైలు సరిహద్దుల దగ్గరికి వెళ్లవద్దని ప్రజలకు హెచ్చరికలు వచ్చాయి. జైలు బయట భారీగా తవ్వకాలు జరుగుతున్నాయని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. జైలు చుట్టూ యాంటీ ట్యాంక్ మైన్స్, లోపల యాంటీ పర్సనల్ మైన్స్ ఉన్నాయి.జైలు చుట్టూ ముళ్ల తీగలతో ఎత్తైన గోడలు ఉన్నాయని సిరియన్ సివిల్ డిఫెన్స్ గ్రూప్ వైట్ హెల్మెట్స్ షేర్ చేసిన చిత్రాలు చూపిస్తున్నాయి. చుట్టూ గార్డు టవర్లు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ గ్రూపుల నుంచి వచ్చిన ఆరోపణలను అసద్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఖండిస్తూ ఉండేది. అవన్నీ అవాస్తవమని, రుజువులు లేకుండా చేస్తున్న ఆరోపణలని పేర్కొనేది.తమ కుటుంబీకులను సెడ్నేయాలో ఉంచారని చాలామంది నమ్ముతున్నారు. అసద్ పాలన అంతం కావడంతో ఇకనైనా తమ ఆత్మీయుల ఆచూకీ తెలుస్తుందేమోనన్న ఆశతో బంధువులు ఎదురుచూస్తున్నారు.